

మంటలను అదుపులోకి తెస్తున్న అగ్నిమాపక సిబ్బంది

## స్క్రాప్ దుకాణంలో అగ్ని ప్రమాదం

మూసాపేట, మే 4, ప్రభాతవార్త : కూకట్‌పల్లి సాయి బాబానగర్‌లో స్క్రాప్ దుకాణంలో అగ్ని ప్రమాదం సంభవించింది. స్క్రాప్ దుకాణంలో అనుమతి లేకుండా చిన్న సిలిండర్లను నిల్వ చేయడంతో అందులోని ఓ సిలిండర్ లీకై పేలి అగ్ని ప్రమాదానికి కారణ మైంది. పక్కనే ఉన్న స్క్రాప్‌కు అంటుకుని మంటలు చెలరేగాయి. స్థానికులు ఫిర్యాదు చేయడంతో అగ్ని మాపక శాఖ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. అనుమతులకు విరుద్ధంగా చిన్న సిలిండర్లను నిల్వ ఉంచడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు వాపోయారు. దాదాపు 2 లక్షల విలువైన స్క్రాప్ అగ్నికి ఆహుతయినట్లు తెలుస్తోంది.


హైదరాబాద్ వార్త

# ఒట్టేస్తా.. మాటిస్తా.. ఓటేసి గెలిపించండి

ఖర్చు కొండంత.. లెక్కల్లో పిసరంత..

ఎన్నికలు అభ్యర్థుల చేతి చమురు వదిలిస్తుండగా, కొన్ని వర్గాలకు ఉపాధి లభిస్తోంది. నోటిఫికేసన్ వచ్చింది మొదలు అటు పార్టీలు, ఇటు అభ్యర్థులు విజయం సాధించేందుకు వీలుగా ఏర్పాట్లులో నిమగ్నమయ్యారు. రోజువారీ నిర్వహించే ప్రచారానికి వాహనాలు, కార్యకర్తలకు భోజనాలు, సభలు, సమావేశాల నిర్వహణకు ఫంక్షన్ హాళ్లు, ప్రచార రథాలు, బ్యానర్లు, పోటీగా ఏర్పాటు చేస్తుండటం అన్ని వర్గాలు కలిసి వస్తోంది. ఒక్కో అభ్యర్థికి రోజువారీగా సగటును రూ.2 నుంచి రూ.4లక్షల మేరకు వెచ్చిస్తున్నారు. కానీ ఇవేమీ అభ్యర్థులు చూపించే లెక్కట్లో కన్పించకపోవడం గమనార్హం.

హైదరాబాద్, మే 4 ప్రభాతవార్త : పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయ పార్టీల నేతలు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. గెలుపోటములను ప్రభావితం చేసే సామాజిక వర్గాలకు చేరువయ్యేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. గెలవగానే చెప్పిన పనులన్నీ చేస్తానని మాటివ్వడమే కాకుండా కొన్ని చోట్ల బాండు పేపరుపై సంతకాలు చేసి దాఖలాలున్నాయి. ఓటర్లలో విశ్వాసాన్ని నింపేందుకు జాతీయ స్థాయి నేతలనే కాకుండా, రాష్ట్ర స్థాయి, పొరుగు రాష్ట్రాల



నుంచి పేరొందిన నాయకులను తీసుకువచ్చి ప్రచారంలోక దించుతున్నారు. ఎన్నికల పుణ్యమా అని హోటళ్లు, రెస్టారెంట్లకు గిరాకీ విపరీతంగా పెరిగింది. ఉదయం ఆరు గంటలకే ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్న పార్టీలు, తమ వెంట ప్రచారంలో పాల్గొనే నాయకులు, కార్యకర్తలకు అల్పాహారం, ఛాయ్, మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారు. కొన్ని పార్టీలు ఆ రోజు ఏ కాలనీలో ప్రచారం ప్రారంభించాల్సి ఉంటుందో అక్కడికే మొబైల్ టిఫిన్ సెంటర్‌ను పిలిపించుకుని నాయకులు, కార్యకర్తలకు టిఫిన్లు అందిస్తున్నారు.

**పోల్ మేనేజ్‌మెంట్ కీలకం..** ఇంతకాలం చేసిన ప్రచారం ఒక ఎత్తయితే పోలింగ్‌కు దగ్గర పడుతున్న కొద్దీ ముందు చేసే పోల్ మేనేజ్‌మెంట్ గెలుపులో కీలకం కానుంది. ఇప్పటి వరకు బస్తీలు, కాలనీల్లో ఎవరికి ఏ మేరకు ఓటర్ల మద్దతు ఉందో, ఎక్కడ వ్యతిరేకత ఉందో, అందరూ ఒక అంచనాకు వచ్చారు. వీరి లెక్కలు తలకిందులు చేసేలా చివరి మూడు, నాలుగు రోజుల నేతల తాయిలాలు ప్రభావితం చూపుతాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గత ఎన్నికల్లో తనకు వ్యతిరేకత ఉన్నచోట్ల ఒక్కో ఇంటికి ఏకంగా కొంత నజరానా ఇచ్చారని ప్రచారంలో ఉంది. చివరి రెండు రోజులు ఓటర్లను ప్రలోభ పెట్టడానికి నేతలు అన్ని రకాలుగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. కాగా.. మరోవైపు వీటిని అరికట్టడానికి ఎన్నికల సిబ్బంది కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు.

# ప్రలోభాలకు గురిచేస్తే.. చర్యలు

### బెదిరింపులకు పాల్పడినా అబద్దాలు ప్రచారం చేసినా కేసులు



హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త: లోక్‌సభ ఎన్నికలు మే 13న జరగనున్నాయి. ఇప్పటికే నామినేషన్ల పర్వం ప్రారంభం కావడంతో ప్రచారం ఊపందుకుంటుంది. ఈ ఎన్నికల్లో గెలవడానికి అభ్యర్థులు చేయని ప్రయత్నమంటూ ఉండదు. ఓటరన్లను ప్రసన్నం చేసుకోవడానికి అనేక తాయిలాలు అందిస్తుంటారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేసినా.. ఎన్నికల చట్టం ప్రకారం నేరమే. ప్రభావితం చేసినవారిపై భారతీయ శిక్షాస్మృతి, ప్రజా ప్రాతినిధ్య చట్టం - 1951 (రిప్రజెంటేషన్ ఆఫ్ పీపుల్ యాక్ట్) ఎక్సైజ్ చట్టం -1968 ప్రకారం పలు రకాల కేసులు నమోదు చేస్తారు. ఏయే నేరాలకు ఎలాంటి శిక్షలు ఉంటాయో తెలుసుకుందాం.

**మద్యం పంపిణీ చేస్తే..** ఎన్నికల్లో ఓటరన్లను ప్రసన్నం చేసుకోవడానికి మద్యం పంపిణీ చేస్తుంటారు. అనుమతి లేకుండా పరిమితికి మించి మద్యం నిలువ ఉంచినా .విక్రయించినా, ఓటరన్లకు పంపిణీ చేసినా కేసు నమోదు చేస్తారు. ఓటర్లకు సారా, మద్యం, ఇతర మత్తుపదార్థాలు ఏవీ ఇచ్చినా నేరమే అవతుంది. పట్టుబడిన మద్యాన్ని బట్టి ఎక్సైజ్ చట్టం 1968-సెక్షన్ 34(ఏ)ప్రకారం ఆరునెలల నుంచి ఏడాదది జైలు శిక్ష పడుతుంది. రూ.5వేల నుంచి రూ.20వేలమేరకు జరిమానా విధిస్తారు.

**బెదిరింపులకు పాల్పడితే..** ఎన్నికల్లో తమకే ఓటెయ్యాలని అభ్యర్థులు, పార్టీల నాయకులు ఓటరన్లను బెదిరించకూడదు. ఓటర్లను బెదిరిస్తే ఐపిసి 171(సి) ప్రకారం కేసు నమోదు చేస్తారు. ఏడాది జైలుతో పాటు జరిమానాలు విధించవచ్చు. రెండూ విధించే అవకాశం కూడా ఉంటుంది.

**ఓటర్లకు డబ్బులు పంచితే..** ఎన్నికల్లో గెలవడానికి అభ్యర్థులు ఓట్లను నోట్లతో కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తారు. ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసేటప్పుడు పట్టుబడితే ఐపిసి 171(ఇ) ప్రకారం ఏడాది జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం శిక్షలు అమలు చేస్తారు.

**విద్వేషపూరిత ప్రసంగాలు..** ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు వర్గాల మధ్య శతృత్వాన్ని పెంచేలా విద్వేషపూరిత ప్రసంగాలు చేసే వారిపై ప్రజాప్రాతినిధ్య చట్టం (ఆర్‌పి యాక్ట్) 125 ప్రకారం మూడేళ్ల జైలుశిక్ష లేదా జరిమానా ఉంటుంది. రెండూ విధించవచ్చు. ఎవరూ మతాలు, వర్గాలను కించపరిచేలా, మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడకూడదు.

**కానుకలు ఇవ్వడం..** ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులతోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఓటర్లను ఆకర్షించడానికి కానుకలు అందించినా నేరమే. మహిళలకు చీరలు, యువకులు స్పోర్ట్స్ కిట్స్, ఫోన్లు ఇలా ఏవీ ఇచ్చినా ఐపిసి 171(ఈ)ప్రకారం ఏడాది జైలుశిక్షతోపాటు జరిమానా విధిస్తారు.

**అబద్దాలతో ప్రచారం..**
ఎన్నికల్లో పోటీ చేస్తు న్న అభ్యర్థులు అబద్దాలు చెబుతూ ప్రచారం చేస్తే నేరమే అవుతుంది. లేనివాటిని ఉన్నట్లు చెప్పడం, పోటీ చేసే రాజకీయ ప్రత్యర్థిపై తీవ్రమైన నిందలు వేస్తూ అబద్దాలు చెప్పడం నేరంగా పరిగణిస్తారు. అందుకు ఐపిసి 171(జీ) ప్రకారం జరిమానా విధిస్తారు.

## ఏ.ఎం.రూట్‌లో 24 గంటలపాటు పుష్పక్ ఏసీ బస్సులు

**కంటోన్మెంట్ డిపో మేనే జర్ డిఎం.ఎల్. రాంమోహాన్**

కంటోన్మెంట్, మే 4 ప్రభాతవార్త: సికింద్రాబాద్ స్టేషన్ ట్యాంక్ బండ్ మెహిదీపట్నం మీదుగా శంషాబాద్ ఏయిర్‌పోర్టుకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం 24 గంటల పాటు ఏ.ఎం.రూట్‌లో ప్రతి గంటకు ఒక బస్సును ఏర్పాటు చేసినట్లు కంటోన్మెంట్ డిపో మేనేజర్ డిఎం.ఎల్. రాంమోహాన్ తెలిపారు. శనివారం సికింద్రాబాద్ జె.బి.ఎస్.లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుష్పక్ ఏసీ ఏఎంరూట్‌లో గతంలో ఒసరోజీని దేవి కంటి ఆసుపత్రి నుంచి పి.వి.హైవే మీదుగా ఆర్‌ఎంగర్ మీదుగా వెళ్లేదన్నారు. అయితే ప్రయాణికుల కోర్కె మేరకు ఈ ఏఎం బస్‌లను పి.వి.హైవే మీదుగా వెళ్లకుండా మెహిదీపట్నం రైతు బజార్, రేతిబౌలి, జ్యోతి నగర్, అత్తాపూర్, ఉప్పర్ పల్లి, రాజేంద్రనగర్ క్రాస్ రోడ్డు, ఆర్‌ఎంగర్ మీదుగా శంషాబాద్ చేరుకుంటుందన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నిమ్స్ డైరెక్టర్‌కు అరుదైన గౌరవం



హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త: నిజాం ఇనిస్టి ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్పకు అరుదైన గౌరవం దక్కింది. దేశంలోని సీనియర్ సర్జన్‌గా పలు విభాగాల్లో సేవలు అందిస్తున్నందుకు గానూ రాయల్ కాలేజ్ ఆఫ్ పిజిషిన్స్ అండ్ సర్జన్స్ ఆఫ్ గ్లాస్గో ఎఫ్‌ఆర్‌సిఎస్ (ఫెలోషిప్ ఆఫ్ ది రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్) అవార్డుతో గౌరవించనుంది. ఆకళాశాల 486 ఏళ్లన చరిత్రలో ప్రభుత్వ రంగ ఆస్పత్రి సర్జన్‌కి కేటాయిం చడం ఇదే ప్రథమం. డైరెక్టర్ బీరప్ప వైద్యవృత్తిలో అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు చేయడంతో పాటు ఆస్పత్రిలో పేద రోగులకు నాణ్యమైన సేవలు, వేగంగా అందించేలా చొరవ తీసుకున్నారు. ఓ సర్జన్‌గా వేల శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ఏడాది నవంబర్ లేదా డిసెంబర్‌లో గ్లాస్గోలో నిర్వహించే సదస్సులో ఆయనకి ఎఫ్‌ఆర్‌సిఎస్ అవార్డుతో సత్కరించనున్నారు.

# ఓటింగ్ రోజు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలి

**అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ ఆదేశం**



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ రోనాల్డ్‌రోస్

హైదరాదాద్, మే 4,ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మే13వ తేదీన ఓటింగ్ ఉన్నసందర్భంలో పోలింగ్ సిబ్బంది, ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన అన్ని వసతులు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం పార్లమెంట్, అసెంబ్లీ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసుతులు, ఎండలు తీవ్రంగా ఉన్న క్రమంలలో పోలింగ్ కేంద్రాల వద్ద షామియానా, త్రాగునీరు ఏర్పాటులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈవసతులను ఏర్పాటు చేసేందుకు ఒక ఇంచార్జిని ఏర్పాటు చేసిన అతని పేరు హోదా వివరాలు తెలియజేయాలని ఆర్‌వో,ఏఆర్‌వోలను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో లైటింగ్, ఫ్యాన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న నేపథ్యంలో ఎన్నికల అధికారులకు సిబ్బందికి జ్యూస్, మజ్జిక ఏర్పాటు చేయాలని ఈఏర్పాట్లకోసం సెక్టార్ ఆఫీసర్ వద్ద కొంతమొత్తం అడ్వాన్స్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ అసిస్టెన్స్ బూత్‌ను కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

**సిప్లమెంటరీ ఈవిఎం రెండోదశ రాండమైజేషన్ పక్రియ పూర్తి**

హైదరాబాద్ పార్ల మెంట్ నియోజకవర్గానికి ఎన్నికల కమిషన్ నుంచి వచ్చిన సిప్లమెంటరీ ఈవిఎం రెండోదశ రాండమైజేషన్ ప్రక్రియను పొలిటికల్ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి సమక్షంలో కమిషనర్ రోనాల్డ్‌రోస్ పూర్తి చేశారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 1944 పోలింగ్ కేంద్రాలు కాగా ఒకొక్క పోలింగ్ కేంద్రానికి రెండు బ్యాలెట్ యూనిట్‌లు అవసరం ఉంటాయి. దానితోపాటు 25శాతం రిజర్వ్‌తో బ్యాలెట్ యూనిట్‌లను రాండమైజేషన్ ప్రక్రియను శనివారం పూర్తి చేశారు. ఈకార్యక్రమంలో హైదరాబాద్ రిటర్నింగ్ అధికారి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, అడిషనల్ కమిషనర్ మంగతాయారు, ఈవిఎం నోడల్ అధికారి రాజజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రోహిత్ వేముల ముమ్మాటికి దళితుడే..

**కేసును పునర్విచారణ చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు: రోహిత్ తల్లి రాధిక**



విద్యార్థులతో కలిసి సమావేశంలో మాట్లాడుతున్న రోహిత్ వేముల తల్లి రాధిక

గచ్చిబౌలి, మే 4 ప్రభాతవార్త : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆత్మహత్య చేసుకొని చనిపోయిన రోహిత్ వేముల కులం గురించి పోలీసులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, రోహిత్ వేముల ముమ్మాటికి దళితుడేనని రోహిత్ వేముల తల్లి రాధిక పేర్కొన్నారు. ఈమేరకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రధాన గేటు ముందు హెచ్‌సియు విద్యార్థి నాయకులు, విద్యార్థులతో కలిసి రాధిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ రోహిత్ వేముల ఎస్‌సీ కాదు అని పోలీసులు కోర్టుకు రిపోర్టును అందజేసి కేసును క్లోజ్ చేశారని అన్నారు. రోహిత్ వేముల కులంపై పోలీసులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, రోహిత్ చదువలేక చనిపోయాడని పోలీసులు రిపోర్టు ఇవ్వడం హేయమన్నారు. రోహిత్ చదువులో ఎంతో ముందుండేవాడని, ఎంఎస్‌ఈ రాష్ట్ర 6వ ర్యాంక్ సాధించడంతో పాటు జెఆర్‌ఎఫ్‌లో క్వాలిఫై అయ్యాడని అన్నారు. చదువలేక చనిపోయాడని పోలీసుల ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రోహిత్ వేముల రాసిన రచనలు చదివితే రోహిత్ గురించి తెలుస్తుందని అన్నారు. 2016నుంచి ఇప్పటి వరకు పోలీసులు చేసిన విచారణ మొత్తం తప్పుడు ఎంక్వయిరీ అని, శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కేసును పునర్విచారణ చేయాలని విన్నవించినట్లు తెలిపారు. కేసును తిరిగి ప్రారంభించి, నిస్పక్షపాత విచారణ చేపడుతామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చాడని అన్నారు. రోహిత్ వేముల ఆత్మహత్య సమయంలో ఆందోళన చేపట్టిన హెచ్‌సియు విద్యార్థుల మీద పోలీసులు తప్పుడు కేసులు పెట్టారని, వెంటనే విద్యార్థుల మీద పెట్టిన కేసులను ఎత్తివేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. బిజెపికి చెందిన వ్యక్తులకు అనుకూలంగా కేసును క్లోజ్ చేశారని అన్నారు. రోహిత్ కేసును విచారణ చేపడుతామని చెప్పిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# పత్రికలు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు

**సినీహీరో సుమన్**



పురస్కారాలను ప్రదానం చేస్తున్న సినీ నటులు సుమన్

చిక్కడపల్లి, మే 4 ప్రభాతవార్త: పత్రికలు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు అని ప్రముఖ సినీనటుడు సుమన్‌అన్నారు. శనివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావుకళావేదిక లో పినాకినీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, డాక్టర్ కొండూరు హరినారాయణరెడ్డి సం యుక్త ఆధ్వర్యంలో ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా పత్రికారంగానికి చెందిన పాత్రికేయులను ఘనంగా సత్కరించి అభినందించే కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత మురళీమోహన్‌రాజు ఆధ్వర్యంలో జరిగింది. కేంద్ర సంగీతనాటక అకాడమి సభ్యురాలు, ప్రముఖ నృత్యగురువు డాక్టర్ ఎస్‌పి.భారతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాలలో బ . ా ్ ౧ ం గా పురస్కారాలను ప్రదానం చేసిన అనంతరం హీరో సుమన్ మాట్లాడుతూ ప్రపంచ మంతటా పత్రికా స్వేచ్ఛకు సంబంధించి ప్రాథమిక సూత్రాలను ప్రచారం చేయలని, పత్రికా స్వేచ్ఛపై జరిగే దాడుల్ని అరికట్టాలని అన్నారు. కార్యక్రమానికి ముందు 'పత్రికా ప్రాముఖ్యత'పై కవిసమ్మేళనం జరిగింది. ఉత్తమ జర్నలిస్టు అవార్డులను రాయప్రోలు వెంకటరమణ, ముదుంబై శ్రీనివాస్, తంగెళ్ళపల్లి కనకాచారి, సైదులు, చిలుకురి అఖిలేష్, ఓలేటి శ్రీనివాసాచార్య, రాజనాల సత్య, శ్రీనివాస్, డాక్టర్ అవ్వారు వేణు గోపాల్‌లను ఘనంగా సత్కరించి అభినందిం చారు. కార్యక్రమంలో విశ్రాంత జడ్జ్ బూర్గుల మధుసూదన్, సినీ దర్శకులు చంద్రమహేష్, ఎస్.రామచంద్రరావు, వై.చంద్రశేఖరరెడ్డి, రాధా కుసుమ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఎంచుకున్న రంగాల్లో ప్రోత్సహించాలి



జిటియస్ కాలనీలో 4కెఎమ్ రన్‌లో విజేతలకు జ్ఞాపికలను అందజేసిన కళ్ళెం శ్రీనువాస్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, మే 4, ప్రభాతవార్త : విద్యార్థులకు చదువుతో పాటు వారు ఎంచుకున్న రంగాలలో ప్రోత్సాహం అందించినప్పుడే వారు ఆయా రంగాలలో రానించగలుగుతారని కళ్ళెం శ్రీనువాస్‌రెడ్డి అన్నారు. శనివారం జిటియస్ కాలనీలో కోచ్ అనిల్ అయ్యప్ప ఆధ్వర్యంలో చాకలి రొక్కయ్య నాల్గవ మెమోరియల్ 4కెఎమ్ రన్ సీనియర్ జూనియర్ కేటగిరిలో నిర్వహించారు. మొదటి, రెండవ, మూడవ స్థానంలో విజేతలకు మెమెంటోను అందజేశారు. అదేవిధంగా అందులో పాల్గొన్న వారికి మెడల్స్‌ను అందజేయడం జరిగింది.

# ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయంలో అల్లుఅర్జున్



ఆర్టీవో కార్యాలయంలో పత్రాలు అందజేస్తున్న అల్లుఅర్జున్

హైదరాబాద్, మే 4,ప్రభాతవార్త: ఖైరతాబాద్ రవాణాశాఖ కార్యాలయంలో సినీహీరో అల్లుఅర్జున్ సందడి చేశారు. గతంలో తనకారు రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన డాక్యూమెంట్లను రవాణాశాఖ కార్యాలయంలో అందజేశారు. ఇవాళ తన బిఎండబ్ల్యూ-ఐ7 కారుకు నంబర్ కేటాయించినట్లు రవాణా శాఖ అధికారులు వెల్లడించారు. ఐ7సిరీస్ కారు సుమారు రూ.2కోట్ల వరకు ఉంటుందని తెలిపారు. అల్లుఅర్జున్ కారుకు టిజి0096664 నంబర్ కేటాయించినట్లు ఖైరతాబాద్ రవాణాశాఖ అధికారి పురుషోత్తం తెలిపారు. హీరో అల్లుఅర్జున్ రవాణాశాఖ కార్యాలయానికి రావడంతో అభిమానులు చూసేందుకు తరలివచ్చారు.

# ముదిరాజ్‌లను బిసి ఎ జాబితాలో చేర్చితే తిరుగుబాటు

### తెలంగాణ రజక సంఘం హెచ్చరిక



అభివాదం చేస్తున్న రజక సంఘం, 57 కులాల సంఘాల నాయకులు

సైఫాబాద్, మే 4 ప్రభాతవార్త: అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన ముదిరాజ్ కులస్తులను బిసి డి జాబితా నుంచి ఎ జాబితాలోకి సహించేది లేదని పెద్ద ఎత్తున తిరుగుబాటు చేపడతామని తెలంగాణ రజక సంఘం, బిసి ఎ జాబితా లోని 57 కులాలు హెచ్చరించాయి. సిఎం రేవంత్‌రెడ్డి ముదిరాజ్ కులస్తులను బిసి ఎ జాబితాలో చేర్చుతామని ప్రకటించడం ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకమని ఆ సంఘాల నాయకులు హెచ్చరించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రజక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పూసల సంపత్, ముత్యాల నర్సింలు, చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేత ఐలమ్మ, 57 కుల సంఘాల నాయకులు ప్రొఫెసర్ ఎం.భాగయ్యా, సుధాకర్ గంగపుత్ర, గడప శ్రీహరి తదితరులు మాట్లాడుతూ ముదిరాజ్‌లను గతంలో బిసి ఎ జాబితాలో చేర్చుతూ నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి జివొ నెంబరు 15ను జారీ చేయడం జరిగిందని, దీనిని రాష్ట్ర హైకోర్టులో సవాల్ చేయడంతో కేసు కొట్టివేయడం జరిగిందని, ఈ కేసు ప్రస్తుతం సుప్రీం కోర్టులో కొనసాగుతున్నదని, ఇలాంటి తరుణంలో రేవంత్‌రెడ్డి తిరిగి బిసి జాబితాలో చేర్చుతామని ప్రకటించడం అన్యాయమన్నారు. బిసిఎ జాబితాలో ఉన్న 57 కులాలు కడు పేదరికంలో ఉండి భిక్షాటనచేసే స్థితిలో ఉన్నాయని, ఈ కులాలను అభివృద్ధి చెందనీయకుండా ఉండేందుకు రేవంత్‌రెడ్డి ముదిరాజ్‌లను బిసి ఎ జాబితాలో చేర్చుతామని ప్రకటించడం దారుణమన్నారు.

రేవంత్‌రెడ్డికి సంచార, అర్ధ సంచార బిసి ఎ కులాలపైన ప్రేమ ఉంటే సమగ్రమైన అధ్యాయనం చేసి రాష్ట్రంలోని బిసి కులాలకు కేటాయించిన 25 శాతం రిజర్వేషన్‌లు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన వ్యతిరేకతను చవి చూడవలసి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ సమావే శంలో సాంబయ్య, గోపాల్, రామ్‌చందర్, అడ్వకేట్ బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పన్నెండుసీట్లు ఇవ్వండి.. రాష్ట్ర రాజకీయాలను శాసిస్తాం

**కుత్బుల్లాపూర్ రోడ్‌షోలో కెటిఆర్**



కుత్బుల్లాపూర్ షాపూర్‌నగర్ రోడ్‌షోను ఉద్దేశించి ప్రసంగిస్తున్న బిఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కె.టి.రామారావు, కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్, ఎంఎల్‌సి శంభీపూర్ రాజు, కార్పొరేటర్లు తదితరులు

కుత్బుల్లాపూర్, మే 4 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో పన్నెండు పార్లమెంట్ స్థానాలు గెలిపిస్తే సంవత్సరం తిరిగేలోపు రాష్ట్ర రాజకీయాలను శాసిస్తామని భారతరాష్ట్ర సమితి వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్, ఎంఎల్‌సి శంభీపూర్‌రాజుల ఆధ్వర్యంలో షాపూర్ నగర్‌లో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్‌కు పోటీచేసే కాంగ్రెస్ ,బిజెపి అభ్యర్థులు రాజకీయ టూరిస్టులేనని, స్థానికంగా గత 27సంవత్సరాలుగా సేవచేస్తున్న బిఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటువేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దిన కెసిఆర్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథంపట్టి 16స్థానాలలో బిఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాష్ట్రంలోని జిల్లాకేంద్రాలలో కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారని అన్నారు. బిజెపి కులాలు, మతాలమధ్య చిచ్చుపెట్టి హైదరాబాద్ విశ్వనగరాన్ని విషనగరంగా మార్చేందుకు కుట్రపన్నుతుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ బిఆర్‌ఎస్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తుందని చెల్లెలిని జైలులో పెట్టిన బిజెపితో ఎట్టి పరిస్థితిలో పొత్తు వుండబోదని స్పష్టంచేశారు. దేశంలో ఎన్‌డిఎ, ఇండియా కూటమిలో లేని పార్టీలు 13 వున్నాయని ఎన్ని కల ఫలితాల తరువాత దేశాన్ని శాసిస్తాయమన్నారు. ఈ పార్టీలు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు నేటికి అమలు కాలేదని కళ్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం, ఐదు గ్యారెంటీల అమలు నేటికీ నోచులేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బూతుపురాణానికే పరిమితమై అభివృద్ధిని తుంగలో తొక్కారని విమర్శించారు. కార్పొరేటర్లు మహ్మద్ రషీదా మహ్మద్‌రఫీ, కొలుకుల జగన్, గుడిమెట్ల హేమలతా సురేశ్‌రెడ్డి,కూన పారిజాతా గౌరీష్, బి.విజయ్‌శేఖర్‌గౌడ్, నదీమ్‌రాయ్, బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలి: ఒవైసీ.. 2లో

## రిజర్వేషన్ల రద్దుపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతున్నది

**ఎంపి ఆర్.కృష్ణయ్య**

సైఫాబాద్, మే 4 ప్రభాతవార్త: బిజపి రిజర్వేషన్ల వ్యతిరేకి అనే ముద్ర పోవాలంటే బిసిలకు చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని వెంటనే ప్రకటన చేయాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా బిజెపి బిసిల రిజర్వేషన్లకు వ్యతిరేకమని, 400 సీట్లు వస్తే ఎస్సీ, ఎస్టీ, బిసి రిజర్వేషన్‌లు ఎత్తివేస్తారనే చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఇదోక తీవ్రమైన అంశంగా ప్రజలు భావిస్తున్నారని, దేశ ప్రజల్లో బిజెపిపై తీవ్రమైన అనుమానాలు రెకెత్తాయని, రిజర్వేషన్‌ల అంశం సున్నితమైనదని, ఇది ఎస్సీ, ఎస్టీ, బిసి ప్రజల అస్థిత్వానికి సంబంధించినదని ఆయన స్పష్టం చేశారు. తమ పిల్లల భవిష్యత్తుకు అంశంగా దేశ ప్రజలు భావిస్తున్నారని, బిసి, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లు బిజెపి రద్దు చేస్తుందనే చర్చ జరుగుతున్నదన్నారు. ప్రజలలో ఆనేక అనుమానాలు భయాందోళనలు కలుగుతున్నాయని, ప్రత్యేకంగా కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ఎస్పీ, ఆర్‌జెడి, డిఎంకె పార్టీలు తీవ్రమైన స్థాయిలో విమర్శిస్తున్నాయని తెలిపారు. ఇది తెలిగ్గా తీసుకునే అంశం మాత్రం కాదని, ఇది శాశ్వతంగా బిజెపికి మచ్చగా మిగిలిపోతుందని ఆయన హెచ్చరించారు.

## జూన్ 18, 19న హైటెక్స్‌లో సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ సమావేశం



సమావేశంలో పాల్గొన్న టిసిఈఐ, ఎస్ఐడబ్ల్యుపి సభ్యులు తదితరులు

గచ్చిబౌలి, మే 4, ప్రభాతవార్త : గత నగరంలోని హైటెక్స్ ఎక్జిబిషన్ సెంటర్‌లో జూన్ 18,19వ తేదీల్లో సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ మూడో ఎడిషన్ సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశం సందర్భంగా తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ ఏడో ఎడిషన్ అవార్డుల కార్యక్రమాన్ని సైతం చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు కొండాపూర్‌లోని మాయా కన్వెన్షన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైటెక్స్ ఎక్జిబిషన్ సెంటర్ టిజి శ్రీకాంత్ మాట్లాడుతూ హైటెక్స్ ఎక్జిబిషన్ సెంటర్, తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ(టిసిఈఐ)ల ఆధ్వర్యంలో జూన్ 18,19వ తేదీల్లో నిర్వహించనున్న ఈ వేడుకతో భారతీయ వివాహ పరిశ్రమలోని నిపుణులందరు ఒకే వేదిక మీదకు రానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆస్ట్రేలియాలోని జాన్ ఇమ్మాన్యుయేల్ సహా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన పలువురు నిపుణులు హాజరవుతారని అన్నారు. ఈవెంట్ బజార్ పేరుతో ఎక్స్‌పోను ఏర్పాటు చేసి 60కి పైగా స్టాల్స్‌లో విభిన్న ఉత్పత్తులు, అత్యాధునిక సేవలను ప్రదర్శనకు ఉంచనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టిసిఈఐ అధ్యక్షుడు ఆళ్ల బలరాంబాబు, ప్రధాన కార్యదర్శి రవిబురా, కోశాధికారి తౌఫిక్‌ఖాన్‌తో పాటు శ్రవణ్ మదిరాజు, రామ్ కె ముప్పన, హిరీష్‌రెడ్డి, కుమార్ రాజా, సుధాకర్, సౌరభ్ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన బిఎస్పీ నేత జయసింహా

అత్తాపూర్ మే 4, ప్రభాతవార్త : గత ఎన్నికల్లో బీఎస్పి పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటి చేసిన రాచమల్ల జయసింహ బీఎస్పీ ముఖ్యనాయకులతో కలిసి నార్సింగి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,మున్సిపల్ చైర్మన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి,పారేపల్లి శ్రీనివాస్ గైడ్ పేదిరిపాటి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలో ఎమ్మెల్యే ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో పాటు ఆయన వెంట ఉన్న యువ నాయకత్వం పార్టీలోకి రావడం మంచి పరిణామని అందరూ కలిసి చేవెళ్ల ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరివారిలో మాజీ బిఎస్పి అసెంబ్లీ ఉపాధ్యక్షుడు రాచమల్ల రాజు కుమార్,కార్యదర్శి ఆదిరాల రవికుమార్, మున్సిపల్ అధ్యక్షుడు చిన్నగాండు భాస్కర్,కార్యదర్శి ఉటు అశోక్,పెద్దగండు నర్సింగ్ రావు,ప్రధాన కార్యదర్శి చింతమోని రమేష్,కోశాధికారి రాచమల్ల రవీందర్,అంకేంగాళ్ల సందీప్,మండల నాయకులు రవీతేజ,మహేష్,సునీల్,రాచమల్ల మదన్,తదితరులు ఉన్నారు.

## ఉద్యోగాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త : నిరుద్యోగ యువతి యువకుల కోసం పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ (గ్రీన్ ల్యాండ్స్) సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు డాక్టర్ విజయలక్ష్మీ, గురు సెవార్, విద్యాభూషన్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిప్లమా అర్హతతో ఎస్ఎమ్‌టీ ఆపరేటర్స్, ప్రొడక్షన్ ఆపరేటర్స్ 150 ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. వీరికి వేతనం నెలకు రూ. 16వేలు ఉంటుంది. ఐటీఐ అర్హతతో ఎస్ఎమ్‌టీ ఆపరేటర్స్, ప్రొడక్షన్ ఆపరేటర్స్ 220 ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. వీరికి వేతనం నెలకు రూ. 15వేలు ఉంటుంది. 10, ఇంటర్ అర్హతతో ఎస్ఎమ్‌టీ ఆపరేటర్స్‌కు 180 ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. వీరికి వేతనం నెలకు 14వేలు ఉంటుంది. ఈ ఉద్యోగాలకు యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవచ్చు. గరిష్ట వయో పరిమితి 33 సంవత్సరాలు, ఆసక్తి గలవారు ఈ నెల 8వ తేదీలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారు కోరారు. మరిన్నీ వివరాలకు పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వెబ్‌సైట్, ఫేస్‌బుక్ పేజీలు, ఫోన్ : 9542433427 / 9515658033లలో సంప్రదించవచ్చును.

## నాదోపాసన ద్వారా భగవంతుని తెలుసుకోవచ్చని నిరూపించిన వాగ్గేయకారుడు త్యాగరాజస్వామి




కార్యక్రమంలో పాల్గొన్న చల్లా నాగసుధ, గాయనీమణులు

చిక్కడపల్లి, మే 4 ప్రభాతవార్త: నాదోపాసన ద్వారా భగవంతుని తెలుసుకోవచ్చని నిరూపించిన వాగ్గేయకారుడు త్యాగరాజ స్వామి అని వక్తలు కీర్తించారు. వాగ్గేయకారుడు త్యాగరాజస్వామి 257 జయంతి ఉత్సవం కార్యక్రమం శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. నిర్వాహక సంస్థ అధినేత్రి, ప్రముఖ గాయనీ చల్లా నాగసుధ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ఆమె శిష్యబృందం కార్యక్రమంలో పాల్గొన్నారు. పంచరత్నకీర్తన గోష్ఠగానం కార్యక్రమంలో భాగంగా ముందుగా జగదానంద కారక,దుడుకుగల, సాధించెనె, కనకనరుచిరా, ఎందరోమహానుభావులు పంచరత్న కీర్తనలతో ఆ ప్రాంగణం ఆధ్యాత్మికసాగరంలో అందరిని అలరించింది. వయోలిన్‌పై అచ్యుతకుమారి, మృదంగంపై శేషశర్మ వాద్యసహకారాన్ని అందించారు. గాయనీమణులు టి.లక్ష్మీప్రభ, చల్లా నాగసుధ, నాగమీనాక్షి, వంగర ఉష తదితరులు అద్భుతంగా గానంచేశారు.

## బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలి

**ఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ**



ఎంపి అసదుద్దీన్ ఓవైసీ పాతబస్తీలో పాదయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

చార్మినార్, మే 4 ప్రభాత వార్త : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్యారంటీ లంటే రాజ్యాంగాన్నిమార్పు చేయడం,రిజర్వేషన్లు రద్దు చేయడం, దేశంలోని మైనార్టీలకు వ్యతిరేకంగా వ్యాఖ్యానించడమేనని ఎఐఎంఐఎం అధ్యక్షులు, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ అన్నారు.చార్మినార్ అసెంబీంల నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో అసదుద్దీన్ ఓవైసీ శనివారం పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి అన్ని రంగాలలోను విఫలమైందని,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానిది హిందూత్వమే ఏకైక ఏజెండా అని అన్నారు.బిజెపి హిందూత్వ దేశంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నదని,దేశంలో మతం పేరిట విద్వేషాలను రెచ్చ గొడుతూ ఓటు బ్యాంక్‌ను పెంచుకునేందుకు బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నదని ఆయన తెలిపారు.దేశంలోని ముస్లింలపై నిత్యం విషం కక్కుతుండటం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో అధికారంలోకి రాకుండ అడ్డు కోవలసిన అవసరం ఎంతైనా ఉందని,అడ్డుకోకపోతే రాజ్యాంగానికి, రిజర్వేషన్లుకు ముప్పు తప్పదని ఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ ఆంధోళన వ్యక్తం చేశారు. అన్ని రంగాలలోను ముస్లింలు చాలా వెనుకబడి ఉన్నారని,తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్రలో అమలవుతున్న రిజర్వేషన్లు సామాజిక,విద్యా పరమైన అన్ని రంగాలలో వెనుక బాటు కారణంగా అందిస్తున్నారని ఆయన వెల్లడించారు.ముస్లింల అభివృద్ధి బిజెపికి నచ్చటం లేదని, దీని కారణంగానే రిజర్వేషన్లు రద్దు చేస్తామని బిజెపి ప్రభుత్వం అంటున్నదని ఆయన తెలిపారు. ఎంఐఎం హయాంలోనే పాతబస్తీ అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ,మాజీ శాసన సభ్యులు ముంతాజ్ అహ్మద్ ఖాన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

### మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం, వికలాంగుల సంఘం

## సికింద్రాబాద్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి పద్మారావుకు మద్దతు

సైఫాబాద్, మే 4 ప్రభాతవార్త: గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిగలకు ఎంతో మేలు చేసిందని అందువల్ల సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటి చేస్తున్న తీగుళ్ల పద్మారావుకు సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నామని మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం, వికలాంగుల సంఘం (ఎంఆర్‌పిఎస్) ప్రకటించింది. బడుగు బలహీన వర్గాల ముద్దు బిడ్డ పద్మారావును అన్న అని పిలిస్తే చాలు ఆపదలో ఉన్నవారిని అదుకునే మంచి మనసు ఉన్న వ్యక్తి అని సమితి నాయకులు వివరించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ మీసాల కురుమయ్యమాదిగ, కార్యనిర్వాహక అధ్యక్షుడు చేకూరి గణేష్, మాదిగ స్టూడెంట్ పొలిటికల్ జెఎసి ఛైర్మన్ బుషిపాక గణేష్, ప్రధాన కార్యదర్శి పుట్టల సందీప్‌మాదిగ, అంబర్‌పేట వికలాంగుల సంఘం అధ్యక్షుడు జూపల్లి శ్రావణ్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ పద్మారావు విజయం కోసం మాదిగలు, విద్యార్థులు, ఉద్యోగులు, వికలాంగులు, మేధావులు, వృద్ధులు పెద్ద ఎత్తున ప్రచారం చేసి గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని తీసుకువచ్చిందని, రైతులకు రైతు బంధు పథకం తీసుకువచ్చిందని, వికలాంగులకు పెన్షన్‌ను పెంచిందని, అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో తగినన్ని సీట్లు కేటాయించిందని వారు ఈ సందర్భంగా వివరించారు. మాదిగలకు వ్యతిరేకంగా ఉన్న కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థులను చిత్తుగా ఓడిస్తామని హెచ్చరించారు.

## పాతబస్తీ రౌడీషీట్లరకు కౌన్సెలింగ్



చార్మినార్, మే 4 ప్రభాతవార్త : రౌడీ షీటర్లు సత్ ప్రవర్తనతో మెలగాలని ఫలక్ నుమా ఎసిపి బి.వై.స్వామి అన్నారు. ఎన్నికల పోలింగ్ సందర్భంగా ముందు జాగ్రత్తగా శనివారం కాలాఫత్తర్, బహదూర్‌పుర, ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ల పరిధిలోని నలభై ఐదు మంది రౌడీషీటర్లకు ఫలక్‌నుమా ఏసిపి కార్యాలయం ఆవరణలో కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఫలక్‌నుమా ఎసిపి బి.వై.స్వామి మాట్లాడుతూ రౌడీ షీటర్లు మంచి ప్రవర్తనతో మెలగాలని,బెదిరింపులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కాలాఫత్తర్ ఇన్‌స్పెక్టర్ గోపీ, ఫలక్‌నుమా సిఐ ఆదిరెడ్డి, బహదూర్‌పుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, ఎస్ఐలు పాల్గొన్నారు.

## నేడు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో బిజెపి బహిరంగ సభ

కంటోన్మెంట్, మే 4 ప్రభాతవార్త: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో బిజెపి భారీ బహిరంగ ఎసభ నిర్వహించనున్నట్లు మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించే భారీ బహిరంగ సభకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డితో పాటు రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బిజెపి కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

## కంటోన్మెంట్‌లో బిఆర్ఎస్‌ను గెలిపించాలి : రావుల శ్రీధర్ రెడ్డి



6వ వార్డు కార్తీక్ ఎన్‌క్లేవ్ కాలనీ ప్రతినిధులతో సమావేశంలో ప్రసంగిస్తున్న రావుల శ్రీధర్ రెడ్డి, పాండు యాదవ్

కంటోన్మెంట్, మే 4 ప్రభాతవార్త: కంటోన్మెంట్‌లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కంటోన్మెంట్ ఎన్నికల ఇన్‌ఛార్జి రావుల శ్రీధర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్‌లు తెలిపారు. శనివారం కంటోన్మెంట్ 6వ వార్డులోని కార్తీక్ ఎన్‌క్లేవ్, కిరణ్ ఎన్‌క్లేవ్,జవహర్ రైల్ కాలనీ, జూపిటర్ కాలనీ పరిసర ప్రాంతాల్లోని కాలనీ ప్రతినిధులతో సమావేశమై బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ అభ్యర్థి నివేదిత సాయన్నలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

### మంత్రి పొంగులేటిని అభినందించిన ముప్పిడి గోపాల్



కంటోన్మెంట్, మే 4 ప్రభాతవార్త: కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌ఛార్జిగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బాధ్యతలు అప్పగించినందుకు సంతోష్ వ్యక్తం చేస్తూ శనివారం కంటోన్మెంట్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్ మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావ్, కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఎన్.శ్రీగణేష్, దళిత రత్న డి.రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### రాహుల్,ప్రియాంకా గాంధీ సేన మైనార్టీ వింగ్ ప్రెసిడెంట్‌గా మహ్మద్ ఫయాజ్



ఫయాజ్‌కు నియామకపత్రం ఇస్తున్న కిరణ్‌కుమార్

హైదరాబాద్,మే 4,ప్రభాతవార్త: రాహుల్,ప్రియాంకాగాంధీ సేన రాష్ట్ర మైనార్టీ వింగ్ ప్రెసిడెంట్‌గా నగరానికి చెందిన మహ్మద్ ఫయాజ్ నియమితులయ్యారు. ఈమేరకు శనివారం ఓల్డ్ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర సెక్రటరీ జనరల్ డాక్టర్ కిరణ్‌కుమార్ ఫయాజ్‌కు నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా రాహుల్,ప్రియాంక గాంధీల ఆలోచనలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీబలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఆర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ మల్లు శివరామ్, రాహుల్, ప్రియాంకా సేన స్టేట్ జాయింట్ సెక్రటరీ టి.రాజేష్, సిటీ ప్రెసిడెంట్ కళ్యాణ్, కృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలి

**హోం ఓటింగ్‌ను పరిశీలించిన కలెక్టర్ శశాంక**

అత్తాపూర్ మే 4,ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని రంగారెడ్డి జిల్లా ఎన్నిలక అధికారి, కలెక్టర్ శశాంక పేర్కొన్నారు. శనివారం రాజేంద్రనగర్‌లోని హైదర్‌గూడ,వాసుదేవ్ నగర్‌లో



వృద్ధుడిని హోం ఓటింగ్ తీసుకుంటున్న కలెక్టర్ శశాంక

వయోవృద్ధులు, దివ్యంగులు ఇంటి నుండి వినియోగించుకున్న హోం ఓటింగ్ ప్రక్రియను కలెక్టర్ శశాంక ప్రత్యేకంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఓటు మనం బలం అన్ని ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలని తెలిపారు. వయోవృద్ధులు,దివ్యంగుల నుండి తమ సిబ్బంది హోం ఓటింగ్ తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, తహసీల్దార్ పాల్గొన్నారు.

## కల్లబొల్లి మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుంది

**ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**



బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశమైన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

కంటోన్మెంట్, మే 4 ప్రభాతవార్త: లోక్ సభ ఎన్నికల గడువు సమీపిస్తున్నందు వల్ల ప్రచారాన్ని మరింత ఉధృతం చేయాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. శనివారం మారేడ్‌పల్లి లోని తలసాని నివాసంలో సనత్‌నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలుఇచ్చారు. ఎన్నికల ప్రచారం జరుగుతున్న తీరు,ప్రజల నుండి లభిస్తున్న స్పందన గురించి అడిగి తెలుసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు 9 రోజులు మాత్రమే గడువు ఉన్నందున కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వం జరిగిన అభివృద్ధి, ప్రజలకు వివరించాలని తెలిపారు. కల్లబొల్లి మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏవిధంగా మోసం చేస్తుందో ప్రజలకు వివరిసుస్తూ బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు కారు గుర్తుకు ఓటు వేయించాలని సూచించారు. సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుకు రోజు రోజుకు ప్రజాదారణ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మహేశ్వరీ, మాజీ కార్పోరేటర్లు అత్తెల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్, శేషుకుమారి, నాయకులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, అత్తెల్లి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరిక్రిష్ణ, బాల్‌రెడ్డి, వెంకటేశ్ రాజ్, మహేశ్ యాదవ్, అంజలి యాదవ్, యేసూరి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల దృష్టికి వాటర్ ప్లాంట్ల సమస్య



రహ్మత్‌నగర్‌లో ప్రజా సమస్యలపై పాదయాత్ర చేస్తున్న కార్పోరేటర్ సిఎన్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, మే 4, ప్రభాతవార్త : ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు డివిజన్ పరిధిలో బస్తీల కాలనీలలో పాదయాత్రలు చేసి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని రహ్మత్‌నగర్ కార్పోరేటర్ సిఎన్‌రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని పలు బస్తీల కాలనీలలో సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర నిర్వహించారు. స్థానికంగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలో వాటర్ ప్లాంట్లు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని తిరిగి ఓపెన్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కార్పోరేటర్ హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో మన్సూర్, ఎక్బాల్, షరీఫ్, ప్రసాద్, రవి, సాబేర్, ఆందాలు, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేత క్రిషాంక్‌ను కస్టడికి కోరిన ఒయూ పోలీసులు

తార్నాక, మే 4 ప్రభాతవార్త : ఉస్మానియా యూనివర్సిటీలో మెస్‌ల మూసివేతపై విద్యుత్, మంచి నీటి కొరత ఉందంటూ సామాజిక మధ్యమాల ద్వార దుష్పచారం చేసిన కేసులో అరెస్టు అయిన బీఆర్ఎస్ నేత మన్నె క్రిషాంక్‌ను పోలీసులు కష్టడికి ఇవ్వాలని నాంపల్లి కోర్టును కోరారు. క్రిషాంక్ ప్రస్తుతం చంచల్‌గూడా జైల్లో ఉన్నాడు. కేసు విచారణలో భాగంగా మరిన్ని వివరాలను తెలుసు కునేందుకు శనివారం ఒయూ పోలీసులు అతనిని కస్టడికి ఇవ్వాలని నాంపల్లి కోర్టును కోరారు. దీంతో పోలీసుల అభ్యర్థనపై స్పందించిన కోర్టు ఒక రోజు క్రిషాంక్‌ను కస్టడికి అనుమతించినట్లు ఇన్స్‌పెక్టర్ రాజేందర్ పేర్కొన్నారు.

## టికెఆర్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

హైదరాబాద్,మే 4,ప్రభాతవార్త: నగరంలోని టికెఆర్ ఎడ్యూకేషనల్ సొసైటీ కళాశాల తన 22వ వార్షికోత్స వేడుకలను ఘనంగా నిర్వహించింది. మీర్‌పేట్‌లోని క్యాంపస్‌లో "షిజ్నే 2024"పేరుతో ఏర్పాటు చేసిన కాలేజ్‌ఫెస్ట్‌లో ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్ కార్తీక్ లైవ్ ఇన్ కాన్సర్ట్ జరిగింది. విద్యార్థులతో క్యాంపస్ మొత్తం కిక్కిరిసిపోయింది. కార్తీక్ తన పాటలతో విద్యార్థులు ఉత్సాహపరుస్తూ జోష్ నింపాడు. అలాగే మొదటి రోజు విద్యార్థులు, కళాశాల సిబ్బంది వివిధ సంస్కృతులు, సంప్రదాయాలను సూచించే భారతీయ సాంప్రదాయ దుస్తులను ధరించారు. ఈకార్యక్రమంలో రక్షణమంత్రిత్వశాఖ సైంటిఫిక్ అడ్వైజర్ డాక్టర్ జి.సతీష్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరుకాగా రంగారెడ్డిజిల్లా చైర్‌పర్సన్ డాక్టర్ అనితా రెడ్డి పాల్గొన్నారు. ఈఫెస్ట్‌ను మూడురోజులపాటు జరుపుకోన్నుట్లు కళాశాల కార్యదర్శి హరినాథ్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో చైర్మన్ తీగలకృష్ణారెడ్డి, కోశాధికారి అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

## విజయవంతంగా బైబిల్ పాఠశాల తరగతులు'

చిక్కడపల్లి, మే 4 ప్రభాతవార్త: ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచి గోల్కొండక్రాస్‌రోడ్స్ హెబ్రోన్‌చర్చ్ ఆధ్వర్యంలో 'విరామ బైబిల్ పాఠశాల తరగతులు' శనివారం విజయవంతంగా ముగిశాయని చర్చ్ చర్చ్ సొసైటీ చైర్మన్ జెసెఫ్ పి.కురియన్, ప్రధాన కార్యదర్శి ఆర్.వీరాచారి వివరించారు. హెబ్రోన్ చర్చ్ ఆధ్వర్యంలో వీబీఎస్ తరగతుల ముగింపు సందర్భంగా శనివారం 'సువార్తర్యాలీ'ని ప్రారంభించిన అనంతరం జెసెఫ్ పి.కురియన్, వీరాచారి మాట్లాడుతూ బ్రదర్ భక్తసింగ్ స్థాపించిన హెబ్రోన్‌చర్చ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతున్నామని, 10 రోజుల పాటు ఈ తరగతులను నిర్వహించామన్నారు. ఈ తరగతుల నిర్వహణలో పాల్గొన్న వారికి మానసిక, ఆధ్యాత్మిక చైతన్యం కల్పించడం జరిగిందన్నారు.ప్రతిభ కనబర్చిన పిల్లలకు ప్రత్యేకంగా బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఓబెద్ జాన్, శామ్యూల్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించిన మాదిగ సంక్షేమ సంఘం



సమావేశంలో మాట్లాడుతున్న రాపోలు రాములు

సైఫాబాద్, మే 4 ప్రభాతవార్త : మాదిగలను అన్ని విధాల మోసం చేసిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు లోక్‌సభ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెపుతామని ఆది నుంచి దళితులు, మాదిగలను అన్ని విధాల అదుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నామని తెలంగాణ అంబేద్కర్ సంఘాల సమాఖ్య, తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం మద్దతు ప్రకటించాయి. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ సంఘాల నేతలు రాపోలు రాములు, యాదయ్య, మల్లికార్జున్ తదితరులు మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కెసిఆర్ దళితుడ్ని సిఎం చేస్తానని, దళితులకు మూడు ఎకరాలు పంపిణి చేస్తామని, కెజి టూ పిజి వరకు ఉచిత విద్యను అందిస్తానని, ఇంటికొక ఉద్యోగం ఇస్తానని మోసం చేశారని ఆరోపించారు. బిజెపి 100 రోజుల్లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి పది సంవత్సరాలు కాలయాపన చేసిందని, ఎన్నికల ముందు కమిషన్ వేసి ఇంకా జాప్యం చేసిందని, బిజెపి పాలనలో దళితులపై దాడులు, హత్యలు పెరిగిపోయాయని, రాజ్యాంగాన్ని మార్చుతామని ప్రకటించిందని ఆరోపించారు.

## ఘనంగా మిడ్‌వైఫ్ దినోత్సవ వేడుకలు

హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త: ఫెర్నాండేజ్ ఫౌండేషన్ ఆధన్వర్యంలో శనివారం అంతర్జాతీయ మిడ్‌వైఫ్ (మంత్రసాని)దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బంజారాహాల్స్‌లోని ఫెన్నాండెజ్ స్టార్క్‌హోమ్, బొగ్గులకుంటలోని ఆసుపత్రిలో సహజ జననాల కోసం అవసరమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణీ తల్లులకు ఆరోమాథెరఫీ, వాటర్ బర్త్ వంటి వినూత్నపద్ధతులపై వివరించారు. అలాగే గర్భినీ తల్లులు శారీరక, మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవడానికి అనువైన వ్యాయామాలను తెలియజేశారు. ఈసందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ఎవిటా ఫెర్నాండేజ్ మాట్లాడుతూ "ప్రతి గర్భిణీ స్త్రీ డెలివరీ సమయంలో తన సంరక్షణలో భాగంగా మంత్రసాని పాత్ర ఎంతో ఉంటుందన్నారు. ప్రసూతి వైద్యులు, వృత్తిపరమైన మంత్రసానులు కలిసి పనిచేసినప్పుడే మెరుగైన ఫలితాలు అందించగలుగుతామని ఛీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తారకేశ్వరి తెలిపారు. ఈకార్యక్రమంలో డిమ్‌వైఎఫ్ సర్వీసెస్ డైరెక్టర్ ఇందర్‌జీత్ కౌర్ తదితరులు పాల్గొన్నారు.

**వార్త CLASSIFIEDS**

**BUSINESS**

★ Income Tax, GST, TDS, FSSAI, Labour, MSME, ISO, Project Reports, Trade Mark.
Contact: +91 7337541083.
(Ro.No.4938)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

**BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL-II, 1st Floor, Triveni complex, Abids, Hyderabad.**

**O.A.NO. 654 OF 2023**

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debts Recovery Tribunal(Procedure) Rule,1993

Between:
Bank of India,
M.I.M.S. Branch, Suraram, 1-1-216,
Suraram 'X' Roads,mQuthubullahpur,
Hyderabad, Telangana State. Rep.by its constituted attorney ....Applicant
AND
M/s Quality Products and another .....Defendants

To
M/s Quality Products, Represented by it Proprietor Mr.E.Babu Rao, S/o E.Adam, Aged about 41 years, Occ: Business, Plot No.53,ABC, Road No.15, Industrial Park Phase-II, Jeedimetla, HYDERABAD-500055.

Whereas, OA No.654/2023 was listed before the Registrar on 26-04-2024.

Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.34,52,288.96 ps (Application along with copies of documents etc., annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(I) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii)you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv)you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.
(v)You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Registrar on 10-06-2024 at 10.30A.M., failing which the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of the Tribunal on this 3rd day of May, 2024

By order of the Tribunal
Registrar
Debts Recovery Tribuna-II
1st Floor, Triveni Complex, Abids, Hyderabad.

# VIJETHA

విజేత
Fresh Healthy Living

CELEBRATING 25 YEARS OF VIJETHA

ONION RED — PER KG Vijetha Price ₹25
CABBAGE — PER KG Vijetha Price ₹28
TOMATO LOCAL — PER KG Vijetha Price ₹28
BENDI — PER KG Vijetha Price ₹36
POTATO — PER KG Vijetha Price ₹36
CAULIFLOWER — PER PC Vijetha Price ₹42
KHEERA — PER KG Vijetha Price ₹42

CARROT — PER KG Vijetha Price ₹45
KIRAN MELON — PER KG Vijetha Price ₹19
DRAGON FRUIT — PER PC Vijetha Price ₹49
MANGO BANGINAPALLY — PER KG Vijetha Price ₹89
KIWI FRUIT 3PC PACK — PER PACK Vijetha Price ₹99
POMEGRANATE — PER KG Vijetha Price ₹189
APPLE ROYAL GALA — PER KG Vijetha Price ₹259

VIJETHA WHOLE WHEAT ATTA 5KG — MRP ₹ 420 Vijetha Offer BUY 1 GET 1 FREE
ORIGINAL KIMIA DATES / ELEPHANT DATES KIMJO 400G BOX — MRP ₹ 310/320 Vijetha Offer BUY 1 GET 1 FREE
AASHIRVAAD ATTA 5KG — MRP ₹335 Vijetha Offer ₹20 OFF ON MRP
RAAGA SUNFLOWER OIL 1LTR POUCH — MRP ₹145 Vijetha Price ₹104 ONLY
BAMBINO SOAN PAPDI 200G — MRP ₹ 90 Vijetha Offer BUY 1 GET 2 FREE
SUNFEAST YIPPEE NOODLES MAGIC MASALA 420G — MRP ₹ 84 Vijetha Offer ₹16 OFF ON MRP
PARLE CANDY BIGGER MANGO BITE 214G — MRP ₹ 60 Vijetha Offer BUY 1 GET 1 FREE

MINUTE MAID / MAAZA MANGO DRINK 1.2 LTR — MRP ₹ 90/75 Vijetha Offer ₹10 OFF ON MRP
HERITAGE BUTTER MILK / MILK SHAKES / BADAM CHARGER 180ML TETRA — MRP ₹ 20/40 Vijetha Offer BUY 1 GET 1 FREE
BNATURAL JUICE 1LT (SELECTED RANGE) — MRP ₹ 140 Vijetha Offer BUY 1 GET 1 FREE
COCOJAL TENDER COCONUT WATER 200ML / BNATURAL SELECT TENDER COCONUT WATER 750ML PET — MRP ₹ 50/160 Vijetha Offer BUY 1 GET 1 FREE
DABUR REAL JUICE PINK GUAVA 1LT — MRP ₹ 140 Vijetha Offer BUY 1 GET 1 FREE
THUMS UP / SPRITE / COCA COLA PET 2.25 LTR — MRP ₹ 100 Vijetha Offer ₹10 OFF ON MRP
JERSEY FLAVOURED BADAM MILK 185ML PET BOTTLE — MRP ₹ 40 Vijetha Offer BUY 1 GET 1 FREE

TAJMAHAL TEA POWDER 500G / RED LABEL NATURAL TEA PWD 500G — MRP ₹ 470/335 Vijetha Offer ₹20 OFF ON MRP
BRU INSTANT COFFEE PWD 100G POUCH — MRP ₹ 250 Vijetha Offer ₹40 OFF ON MRP
BOOST REGUALR 750G POUCH — MRP ₹ 449 Vijetha Offer ₹80 OFF ON MRP
PARLE BISCUITS (CASHEW1KG MARIE 800G/DIGESTIVE 1KG) — MRP ₹ 175-270 Vijetha Offer BUY 1 GET 1 FREE
SUNFEAST DARK FANTASY (CHOCOLATE / VANILLA 100G / 300G & BOURBON 120G & CHOCO CHIPS 350G) — MRP ₹ 35-140 Vijetha Offer BUY 1 GET 1 FREE
SUNFEAST DARK FANTASY CHOCO FILLS 300G — MRP ₹ 170 Vijetha Price ₹99 ONLY
PARLE HIDE&SEEK ROLLS CHOCO 120G — MRP ₹ 75 Vijetha Price ₹29 ONLY

KWALITY WALLS TUB 700ML (SELECTED RANGE) — MRP ₹ 180-379 Vijetha Offer 20% OFF ON MRP
GARNIER SERUM MASK (SELECTED RANGE) — MRP ₹ 99 Vijetha Offer BUY 1 GET 1 FREE
PARACHUTE COCONUT OIL 600ML — MRP ₹ 253 Vijetha Offer ₹45 OFF ON MRP
SANTOOR SOAP 125G*4PC SET — MRP ₹ 199 Vijetha Offer ₹50 OFF ON MRP
CINTHOL SOAP LIME FRESH 150G*4PC SET — MRP ₹ 235 Vijetha Offer ₹36 OFF ON MRP
DABUR RED TOOTH PASTE 300G — MRP ₹ 200 Vijetha Offer ₹40 OFF ON MRP
SURF EXCEL MATIC LIQUID TOP LOAD 3.2LTR POUCH — MRP ₹ 685 Vijetha Offer ₹100 OFF ON MRP

FRUITS AND VEGETABLES OFFERS VALID ON 5th MAY 2024 ONLY.

SINCE 1999 In Customer Service

## Vijetha Supermarkets Pvt. Ltd.

Hyderabad • Visakhapatnam • Guntur • Vijayawada • Kakinada • Rajamahendravaram • Tadepalligudem
Address: HO. 5-4/6, Balaji Towers, Chandanagar, Hyderabad - 500050
vijethasupermarkets VijethaSuperMarketsPvtLtd
*Note: All VISA Master Cards, sodexo Cards & Paytm Accepted
Customer Care: 040 - 2303 4165/4185 (10 AM - 5 PM) Email: customercare@vijetha.in

Scan to download app
*T&C Apply.

